

# మరణం తర్వాత మహారధం

టి.వి. జ్ఞానప్రసూన

నక్షత్రాల్లా మెరిసే ఆభరణాలు కొప్పులో ధరించిన ఊర్వశి వెన్నెలలాటి నవ్వు నవ్వింది...

"నా ప్రేయసి కడగంటి చూపులో ఇలాటి వెలుతురే వుండేది" అనుకొన్నాడు మహాకవి.

ఒక అప్సరస పన్నీటితో కలిపిన చందనం చేతులకు రాస్తోంది. ఊర్వశి పక్క సన్నపాత్రలో ఏదో పానీయం కొద్దికొద్దిగాపోసి మహాకవికి అందిస్తోంది. మరో అప్సరస వింజామరతో మెల్లగా వీస్తోంది. మహాకవి హఠాత్తుగా లేచి నిలబడ్డాడు. ఊర్వశి మీన నేత్రాల్ని పైకెత్తి ప్రశ్నార్థకంగా చూసింది—

"నే వెళ్ళాలి" అన్నాడు మహాకవి.

"ఎక్కడికి?" అంది ఊర్వశి.

"మా లోకానికి" అన్నాడు.

"అయ్యో మా లోకమా! ఇంకా మీ లోకం మీద మోజు తీరలేదా మీకు?

"తీరదు- ఇంకా పదిజన్మల కాలం బ్రతికినా తీరదు" అన్నాడు మహాకవి

"ఏమిటో ఆ మోజు! గుక్కెడు కాఫీకి. అంగుళం సిగరెట్టుకి విన్నర్థుణ్ణి కాకుండా చేసినందుకా ఆ మోజు?

"ఏం చేసినా అది నాలోకం. నాదేశం. నా ఊరు. నా వాళ్ళదగ్గరికి నేపోతాను"

వీల్లేదు- కావాలన్నపుడల్లా వెళ్ళిపోవడానికి ఇదేం సినిమాహాలనుకున్నావా! అంది ఊర్వశి.

"ఏమైనా నేను స్వేచ్ఛని వదలలేను. నన్ను వెళ్ళనీ! నా లోకానికి దూరమై చాలా ఏళ్ళయింది. ఒక్కసారి కంటితో నా వాళ్ళందర్నీ చూసిరావాలి అన్నాడు కవి.

"నీ వాళ్ళు ఎవరు నీ వాళ్ళు? తల్లి తండ్రులేమో నువ్వు అప్రయోజకుడివని-డబ్బు సంపాదించడం చేతకాదని ఇంట్లోంచి తరిమేశారు. ప్రేయసికి పాపం ఎంత ప్రేమ ఉన్నా కట్టుబాట్లు తెంచుకు రాలేకపోయింది. "నేను కవిని నేను ద్రష్టను. నేను వైతాళికుడిని అని నువ్వు అరిచినా ఒక్కరూ వినిపించుకోలేదు. మోసం. అన్యాయం. అవినీతి లంచగొండితనం ఇవన్నీ చొక్కాల్లో దోపుకొని సంపాదన కోసం వడివడిగా పరుగులు తీసే ప్రజ ఒక్క క్షణం నిలబడి నీ కవిత్వానికి చెవియ్యలేదు- అన్నం తిన్నావా! అని అడగలేదు. నిద్ర లేచావా అని అడగలేదు. మానవాళిని మార్చాలని. వారి మనసులు మైనంలా కరగించాలని. అందరినీ ఒకే అనురాగబంధంలోని రచనలతో కట్టాలని ఆలోచిస్తూ నువ్వు రాత్రంతా నక్షత్రాలు చూస్తూ గడిపావని ఎవరికైనా తెలుసా! ఎవరిని చూడాలని వెళతావ్ మహాకవీ!" అంది ఊర్వశి.

"అయినా సరే! నన్నెవ్వరాపరీ వేళ. నే వెళ్లాలి ఊర్వశీ! ఎప్పటికైనా మానవ ప్రపంచంలో ఆ పరుగులు ఆపక తప్పవు. అపుడు వారు నిలబడి చూసుకొంటే ప్రతి గుండె చిట్లి రక్తం కారుతుంటుంది. నరాలన్నీ ముక్కపడిపోయి వుంటాయి కళ్ళల్లో అసహజమైన ఎర్రదనం జ్వలిస్తూ వుంటుంది. ధర్మం, సత్యం, నీతి, కర్తవ్యం చుట్టూ చేసి చప్పట్లు చరుస్తూ వుంటాయి. అప్పుడు — అప్పుడు పాపం ఆ మానవులేమవుతారు? ఎలా సేదతీరుతారు? ఎప్పుడో విన్న నా కవిత్వం గుర్తుకు వస్తుంది. ఎప్పుడో చూచిన నా మొఖం జ్ఞాపకానికి వస్తుంది నా కళ్ళలోని దివ్యకాంతి వారి మొహంపై పారాడి వారి కళ్ళలో వెలుగు నిండుతుంది. అప్పుడు నా కవిత్వమే వారికి మార్గదర్శి అవుతుంది.

"దానివల్ల నీ కేమిటి లాభం?"

"లాభమా ఊర్వశీ. కవి జన్మించేది కవి కోసం కాదు. ప్రజలకోసం దేశంకోసం. ఏనాటి కయినా నిజమైన జీవితాన్ని — నిజమైన మానవత్వాన్ని, నిజమైన కర్తవ్యాన్ని మానవుడు తెలుసుకోగలిగితే — దానికి తన కవిత్వం నాందీ గీతం కాగలిగితే అంతకంటే లాభమేమివుంటుంది ఉండు నన్నొక్కసారి వెళ్ళిరానీ!

"మళ్ళీ నువ్వురావా!"

"ఏమో! నా ప్రేయసి చూపులతో నన్ను కట్టి వేస్తే!"

ఇంకా ప్రేయసి బ్రతికే వుందంటావా.

"ఒకకవి అమృత హస్తాలతో ఆశీర్వదించ బడ్డ సౌందర్యానికి శరీరానికి జరామరణాలు వుంటాయా?"

పొరపడుతున్నావ్ కవీ! నిన్ను ముంచింది విరహకావ్యాలలో ముంచినందుకు ముందు శిక్షగా నరకంలోకి పోయివుంటుంది."

పోనీలే ఆమె నాకోసం సేకరించిన విరహతాపం కొంచెం రుచి చూస్తుంది. నరకంలో ఊ నన్ను పోనీ ఊర్వశీ!

ఎలా ఇలాగే వెళతావా. ఈ పట్టుపీతాంబరాలతో ఈ పాదుకలతో చేతికికటిన పారిజాతా పరిమళంతో ఇలాగే వెళ్తావా!

"వెళ్ళాలనేవుంది నాకు జరుగుతున్న సత్కారం వాళ్ళందరికి తెలియజెయ్యాలని ఈ అమరభోగాలు వారికి చూపించి ఆశ్చర్య చకితుల్ని చెయ్యాలని వుందికాని... అప్పులవాడి పీతాంబరం లాక్కుంటాడేమోనని భయంగావుంది ఊర్వశీ!

ఏమిటీ వెర్రి ఆలోచన! అమర భోగాలు ప్రదర్శించడా లంటున్నావు కదూ!

"ఊ"

"ఊర్వశి వెంటలేందే వారికా భోగమెలా అర్థమవుతుంది?

"అయితే నువ్వూ వస్తానంటావా!

"ఊ"

"ఊ అంటున్నావు అందెకత్తెల్ని వెంట వేసుకు తిరగడం సహించలేని ఛాందసులింకా మా దేశంలో ఎందరో వున్నారు.

"మనిద్దరం అదృశ్యంగా వెళ్ళిచూద్దాం. ఒక్క రాత్రే సుమా! మళ్ళీ వెంటనే నువ్వు నా వెంట వచ్చేయ్యాలి!

"ఊర్వశీ! నిన్ను చూస్తే నాకు ప్రేమకంటే గర్వం ఎక్కువ... పద . వెళదాం" —

ఇద్దరూ అదృశ్యంగా బయలుదేరారు. భూలోకంలోకి రాగానే గుండెలనిండా గాలి పీల్చుకొన్నాడు మహాకవి. ఆ మట్టివాసన తనకెంతో ప్రియంగావుంది. అంతా చాలా మారిపోయింది. ఒక్క తన వూరు పేరు తప్పించి ఏమీ గుర్తుపట్టలేక పోయాడు.

నాలుగు రోడ్లకూడలిలో పెద్ద శిలా విగ్రహం వుంది. పెద్ద పేర్వాణీ! అబ్బా! కళ్ళజోడు — చేతికర్ర. నల్లటి బూటు — ఎవరిదబ్బా ఈ విగ్రహం అనుకొన్నాడు మహాకవి.

"ఏ మంత్రిదో లే మనకెందుకు పద"... అంది ఊర్వశి.

క్రిందనున్న శిలా ఫలకం మీదికి వంగి చూశాడు మహాకవి. ఆశ్చర్యం అరే మెరిసే అక్షరాలతో తన పేరే చెక్కి వుంది దానిపై ఊర్వశి వేపు చూసి —

"ఊర్వశీ! ఇది నా విగ్రహమే!" అన్నాడు.


ఊర్వశి విగ్రహాన్ని ఎగాదిగా చూసి "మరి నువ్వెప్పుడు మంచి దుస్తులు కూడా లేకుండా మాసిన గడ్డంతో సంచరిస్తూ వుండే వాడి వన్నావు!" అంది.

"నిజమే! కాని వాళ్ళలా ఊహించారు నన్ను" అని కవి మళ్ళీ ఫలకం చదివాడు. ఆ వూరిలోని ప్రముఖ వ్యాపారస్థుడు ఆ విగ్రహాన్ని ఆవిష్కరించినట్లుగా వుంది. అది మరీ బాధ అనిపించింది కవికి. పెద్దగా నిట్టూర్చాడు.

"ఏమిటి నిట్టూరుస్తున్నావ్" అంది ఊర్వశి.

"ఒకనాడే మయిందను కొన్నావ్ ఒక సభకి వెళ్ళవలసి వచ్చింది. ఆ నాడు నా స్వీయ కవిత చదవాలి. కాని సభలోకి వెళ్ళడానికి మంచి దుస్తులు లేక పోయాయి. ఈ విగ్రహం ఆవిష్కరించిన వర్తకుని పేరు చెప్పి వెళ్ళమన్నారు. ఆయన చాలా దాతఅని పేరు పొందాడన్నారు. ఆయన దగ్గరికి వెళ్ళాను. కాని నేను నోరు తెరచి అడుగక ముందే ఆయన నా రచన లాయనకు నచ్చవని ధనిక వర్గం వారిని పొగుడుతూ నేను వ్రాయకపోగా వాళ్ళ లోపాలు ఎత్తి పొడుస్తున్నానని — కవి అయిన వాడు బ్రతకాలంటే నలుగురి ప్రాపకం సంపాదించాలని, అవి నా దగ్గర లేవని అన్నాడు. నేను తలవంచుకు వచ్చేశాను. అందే నే చనిపోగానే నా శిలా విగ్రహం ఆవిష్కరించాడట. అసలు నా విగ్రహం ఎందుకు ఆవిష్కరించాలి? ఈ హక్కు వాళ్ళకెవరిచ్చారు!

పైగా చూడు ఊర్వశి అతిసాధారణంగా జీవించిన నన్ను ఎలాటి దుస్తులతో అలంకరించి మురుసుకొన్నారో. ఈ విగ్రహం నిండా కాకులు పిచ్చుకలు గూళ్ళు కట్టుకొంటాయి. ఎక్కడా ఆశ్రయందొరకని [illegible] రోగులు ఈ గట్టున నిద్రపోతారు. [illegible] పోలీసులను



"భారంలో భంగిమ"

చిత్రం : హనుమంతరావు, హైదరాబాద్

# మరణం తర్వాత మహారథం

తప్పించుకోటానికి నా నీడలో దాక్కుంటారు. ప్రభాకరుని ఆగ్రహానికి, వరుణ దేవుని ఆగ్రహానికి గురి అయి ఈ రంగు కొద్ది దినాలలో కరిగిపోతుంది. దీన్ని గురించి మళ్ళీ ఎవరూ పట్టించుకోరు. సరే-పద-నేమందే కుటీరంచూపిస్తాను నీకు — అని మహాకవి ముందుకుసాగాడు.

తను ఒకప్పుడు ఉన్న చోటికి వెళ్ళాడు. తన ఇల్లు కనిపించలేదు. జ్ఞాపకాల్ని వెతుక్కున్నాడు మహాకవి. ఒక పెంకుటిల్లు - ఇంటికి ఎడమ వేపు కొంచె దూరంగా రావిచెట్టు. దాని కిందే కూర్చుని తను వ్రాసుకుంటూ వుండేవాడు. గుమ్మంలో కాసిని పూలమొక్కలు కూడా వుండేవి కావు. కిందికి వసారా దించిన ఇల్లు సూర్యకిరణాలు గుమ్మాలనుంచి, కిటికీలనుంచి, పై కప్పునుంచి చెప్పలేనన్ని కంతలలోనుంచి ఇంట్లోకి దూసుకు వచ్చేవి.

ఆ ఇల్లేది? ఇక్కడన్నీ శుభ్రంగా వున్న ఇళ్ళే కనిపిస్తున్నాయి. కొంచెంసేపటికి రావిచెట్టు కనిపించింది. దానిదగ్గరకి పరుగెత్తాడు కవి. దాని చుట్టూ కంచెవేశారు. రావిచెట్టు మొదట్లో చుట్టూ గట్టుకట్టారు అయితే దీని పక్కనున్నదే తన ఇల్లా వాకిట్లో బారులుతీర్చిన పూలమొక్కలు వెల్లవేసిన గోడలు —రెండడుగులు అటువేశాడు మహాకవి "మహాకవి కుటీరం" అని బోర్డు కనిపించింది. నా పేరుకూడా ఉందే! అని లోపలికి వెళ్ళాడు మహాకవి. ఊర్వశి పరిసరాలన్నీ విచిత్రగా చూస్తోంది.

"కవీ! నువ్వు నాతో ఎన్ని అబద్ధాలాడావు? వాకిట్లో ఒక్క పువ్వేనా వుండేది కాదని- పసిరిక కూడా మొలిచేదికాదని— ఇల్లంతా దుమ్ముకొట్టుకు వుండేదని— చూడు నీ ఇల్లెంత బావుందో— ఈ పూలుచూస్తే కవిత్వం పొంగుతుంది. ఈ చల్లగాలికి ఏ హృదిలో భావాలు కదలవు? స్వర్గం దీనిముందెంత! అంది ఊర్వశి.

"నిజం ఊర్వశీ! నిజం! కాని నేనున్నప్పుడిది ఇలాలేదు. దీనికి పూర్తిగా విరుద్ధంగా వుండేది. మా దేశప్రజలు భూతకాలాన్ని ప్రేమించినట్లుగా వర్తమానాన్ని ప్రేమించలేరు. బ్రతికున్నన్నాళ్లూ నావంక చూడనివాళ్ళు నే చనిపోగానే నా ఇంటిని ప్రదర్శనశాల చేశారులా వుంది.

ఇద్దరూ మరోగదిలోకి వెళ్ళారు. అది మహాకవి వ్రాసుకొనేగది. అందంగా అలంకరించి వుంది. తను వాడిన కలం, వ్రాస్తూ మిగిల్చిన కాగితాలు చక్కగా అమర్చివున్నాయి. కవి వాటి వంక చూస్తూ—

"ఒకోరోజు ఆ కలంలో పోయడానికి సిరా కూడా కరువయ్యేది ఊర్వశీ! అన్నాడు రుద్ధంగా! ఊర్వశి చేలాంచలంతో ఆయన కన్నీరు తుడిచింది. అక్కడున్న చెక్కపెట్టె చూపిస్తూ.

"ఇదేమిటి?" అంది.

"అదే నా ధనాగారం. నా సర్వస్వం. అందులోనే వుండేవి. నే వ్రాసినవి — వ్రాస్తున్నవి రచనలు, ఏలకులు, సిగరెట్లు, ప్రేమలేఖలూ స్వార్థం లేని విశాలహృదయులు నా రచనలు గురించి పొగడుతూ వ్రాసిన ఉత్తరాలు. ఒకచేమిటి- రా చూడు — అని మహాకవి పెట్టె మూత తెరిచాడు. ఆశ్చర్యం? అందులో ఒక్కటిలేదు. ఖాళీగావుంది.

"ఏమీలేవే!" అంది ఊర్వశి.

"బయటపారేశారేమో!" అన్నాడు మహాకవి నిర్లిప్తంగా.

ఇద్దరూ బయటికి వచ్చారు. మహాకవి మనస్సంతా కల్లోలంగావుంది. ఇంతలో ఊర్వశి ఒక్కగా వుకేక పెట్టింది. తీరాచూస్తే అక్కడ బోలెడు మంది జనం కోలాహలంగా వుంది. వినోదాలు- కాలక్షేపాలు జరుగుతున్నాయి. రకరకాల వస్తువులు అమ్ముతున్నారు. పట్టపగలులా వుంది. అక్కడెవరో వేదికపై యువగాయకుడు భావగీతాలు పాడుతున్నాడు. ఆ పాట నాదే! అన్నాడు మహాకవి. విక్రయశాలలో పుస్తకాలు అందమైన అట్టలతో అచ్చువేయించి అమ్ముతున్నారు. అవీ మహాకవివే- కవికి నవ్వు వచ్చింది.

ఓహో! నా రచనలు జనబాహుళ్యం లోకి వచ్చాయి. నా మరణం వీటికి ప్రాణం పోసింది ఊర్వశీ అన్నాడు మహాకవి. కవి, ఊర్వశి మెల్లగా అక్కడి నుంచి కదిలారు. ఒక దంపతుల మాటలు వాళ్ళ చెవిని పోకాయి. ఆమె అంటోంది—


## శ్రీ వెంకటరమణ సాహిత్య మండలి (Regd)

(భారత సుప్రీం కోర్టు తీర్పు ననుసరించి నిర్వహింపబడుచున్నది)

పుష్పాలయ పోటీ నెం. 1 ముగింపు తేదీ 31—7—70

రు. 800 లు గెలుపొందండి! ఒక ఎంట్రీ రుసుము రు. 1-00

ఒకే పేరుతో రెండు కూపన్లకు మించి పంపరాదు. ఆల్ కరెక్టుకు మాత్రమే బహుమతులు

A B C D E F



ఆధారములు : 1) సంపెంగ 2) మల్లె 3) బంగారు బంతి 4) బ్లూబెల్ 5) రేరాణి 6) గులాబి 7) జీనియా 8) వమోలా 9) కాబేజి 10) చంద్రకాంత 11) కలువ 12) బిగోనియా 13) బిళ్ళ గన్నేరు 14) తెల్ల గులాబి 15) ఇంగ్లీషు గడ్డిపువ్వు

నిబంధనలు : A, B, C, D, E, F గల ఆరు పుష్పములు యివ్వబడినవి. ఆయా పుష్పముల పేర్లను ఆయా అక్షరముల కెదురుగా ఆధారముల సహాయంతో వెంబర్లను వ్రాయాలి. దిద్దుబాట్లు, కొట్టివేతలుండరాదు. 2) ఎంట్రీల రుసుమును M. O. కాని క్రాసు చేయని I.P.O. ద్వారా కాని పంపుతూ M.O. రశీదు, కూపనుల వెనుక వైపు మీ పూర్తి అడ్రసు విడిగా వ్రాసి పోస్టుద్వారా ముగింపు తేదీలోగా పంపాలి. I. P. O. అయినచో పై అడ్రసుకు పే ఆర్డరు చేస్తూ పంపాలి. పోస్టలు ముద్ర ముగింపు తేదీగా భావించబడును. అనగా ముగింపు తేదీనాడు కూడా పంపవచ్చును. ఎంట్రీ రుసుమును వేరు విధముగా పంపిన వాటిని పోటీలో నుంచము. 3) ఒకరికన్నా ఎక్కువవిజేతలున్నచో ప్రయిజు పంచబడును. 4) విజేతల లిస్టు కావల్సినవారు స్వంత అడ్రసుగల కవరును గాని, 20 పైసల స్టాంపులను కాని పంపవలెను. విజేతల ఫొటోలు పంపినచో విజేతల లిస్టులో ప్రకటించబడును. 5) పునః పరిశీలన కోరువారు రు. 5—00 M. O. చేస్తూ రశీదు జతపరచి ఫలితము ప్రకటించిన 15 దినముల లోగా మాకు చేరునట్లు పంపవలెను. పునః పరిశీలనలో మీరు విజేతలైనచో ప్రయిజు పంచబడును. లేనిచో రు. 5-00 కోల్పోవుదురు. 6) ఈ పోటీ బాలూకు వివాదములన్నియు ఏలూరు కోర్టులోనే పరిష్కరించుకొనవలెను. 7) ఇతర దేశ నివాసులు ఈ పోటీకి అనర్హులు. 8) పై నిబంధనలు ప్రభుత్వ రూల్సు ననుసరించి రూపొందించబడినవి 9) ఈ పోటీ బాలూకు విషయాల్లో మేనేజరుదే తుది నిర్ణయము.

అడ్రసు : మేనేజరు (పుష్పాలయ)
శ్రీ వెంకటరమణ సాహిత్య మండలి (రిజిష్టర్డు)
గాంధీనగర్, ఏలూరు—2 (W. G.) ఆంధ్రప్రదేశ్

"ఏమండీ, ఒక్కసారిగా మీరింత డబ్బెలా తీసుకురాగలిగారు?" అని.

"వెర్రిదానా! నేను ధనం సంపాదించడం కోసం ఎన్ని ప్లాన్లు వేస్తుంటానో నీకేం తెలుసు?

ఆ మహాకవి చచ్చిపోగానే ఆ రచనలన్నీ తెచ్చి దాచేశాను. ఆయన స్మారకార్థం ఆయన రచనలు అచ్చువేయాలని, ఆయన విగ్రహం నెలకొల్పాలని, ఆయన ఇంటిని ప్రార్థనశాల చేయాలని వీటన్నిటి కోసం ఒక కమిటీ వేశాను. చందాలు పోగుచేశాను. తీరా రచనలు ప్రచురిద్దామంటే అవి ఎక్కడా దొరకలేదు. వాటిని నేను సంపాదిస్తానని చెప్పి— నే దాచినవన్నీ ఎక్కడినుంచో తెప్పించినట్లు దొంగ ఉత్తరాలు వ్రాయించి వాటికోసం విలువైనంత ధనం ఫండ్ లోంచి పుచ్చుకొన్నాను. నేనేమిటి కమిటీలో వాళ్ళంత కాస్తా కూస్తా రుచిచూచిన వాళ్ళే" అన్నాడతను.

కావ్య ఫీత్కారాన్ని మ్రింగి ఊర్వశి వేడి నిట్టూర్పు విడిచింది.

మహాకవికి నోటమాట పెగలలేదు. ఊర్వశి వంక దీనంగా చూశాడు. ఊర్వశి మాయలేని కళ్ళనికి దిక్కించుకొంది ఆకాశంలో దూరంగా ఎక్కడో నల్లని చీకటిలో తెల్లగా ఒకే ఒక వెలుగురేఖ కనిపించింది.

మళ్ళీ వాళ్ళిద్దరూ విగ్రహం దగ్గరికి వచ్చారు ఆ ఫలకంపై కవి ఇలా వ్రాసి వెళ్ళిపోయాడు—

సోదర మానవుడా!
ఓ మానవుడా!
చనిపోయిన వాణ్ణి
స్మరించడంకంటె
బ్రతికున్న వాణ్ణి
బ్రతికేలా చెయ్యి!
మనిషి నరాల్లో
రక్తం పొంగిపొరలుతున్నప్పుడే.
మనిషి ముఖంలో
నవ్వు పువ్వు వికసించేటప్పుడే.
మనిషి మస్తిష్కంలో
భావాలు దిగంతాలు తాకేటప్పుడే
మనిషి ఎదుటి మనిషిలోంచి.
మానవత్వాన్ని చవిచూడగలిగినప్పుడే
మనిషిని గౌరవించు
అర్థం చేసుకో — ఆదరించు
ప్రేమించు — కరుణ కురిపించు.
కుంటివాణ్ణి పరుగెత్తించు
మూగవాణ్ణి నవ్వించు
బద్దలయిన గుండెల్ని
ప్రోగుచేసి పోతపోయి
కారే కన్నీటిని దోసిటపట్టి
దీపం వెలిగించు —
మనిషిని గుర్తించేందుకు
మరణందాకా వేచివుండకు—

★

ముత్యాల సరాలు

దీన కష్టాలు

జీవితములో ఎన్నో రకాలుగా కష్టాలు అనుభవిస్తున్న వ్యక్తులు మనకు తటస్థపడుతుంటారు. భారమైన హృదయముతో జీవితమంతా ఏకాకిగా బ్రతుకేవారు కొందరు. ప్రేమించిన వారిని పెళ్ళిచేసుకొనలేక, పెళ్ళిచేసుకొన్నవారిని ప్రేమించలేక, బ్రతుకంతా నరకంగా మార్చుకొన్నవారు కొందరు. తీర్చలేని అప్పులతో, ఓర్వలేని బాధలతో, ప్రేమించినవారికి దూరమై ఈ లోకములో యేమియు చూచుటకు ఏమీ మిగలకపోగా, కన్నీళ్ళతో బ్రతుకంతా కడిగేసుకొంటున్నవారు మరికొందరు. ఏది ఎలాగున్నా సమస్త మానవకోటిని సృష్టించి, తన ఎనలేని జ్ఞానముతో దాని నేలుతున్న రాజాధిరాజుకు, మానవ జీవితములో, పరిష్కరించలేని చిక్కులంటూ ఏవీ లేవు. ఆయన తుడువని కన్నీళ్లు లేవు. వినలేని నిట్టూర్పులు లేవు. వెలిగించని చీకటి హృదయాలు లేవు. బాగుచెయ్యలేని జబ్బులు లేవు. ఎటుతిరిగి ఈ మన మొండి హృదయము మొదట ఆయనకు లోబడాలి. ఆ దేవుణ్ణి అన్నిటికన్న మిన్నగ ప్రేమించి, ఆయన సంకల్పం చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును. అది మరణమైనను, జీవమైనను, భగ్నమైనను, కరువైనను, శ్రమమైనను, బాధలైనను, ఎత్తైనను, లోతైనను, మరి సృష్టించిన మరి యేదైనను అన్ని మన మేలుకొరకే. క్రీస్తును హృదయములో కలిగిన జీవితము మరణముతో అంత్యమవ్వదు. తిరిగి పరలోకములో మొదలు పెట్టుతుంది. కొన్ని సంవత్సరాల క్రిందట కృష్ణానది వరదలవలన, భీభత్సంగా తయారయిన విజయవాడలోని కృష్ణలంకను చూడటం తటస్థించింది. మట్టితో, కర్రతో, గడ్డితో కట్టిన ఇళ్లు చాలామట్టుకు నామరూపాలు లేకుండా ఎగిరిపోయినవి. అయితే ఇటుకతోను, రాళ్ళతోను కట్టిన ఇళ్ళు చెక్కుచెదరకుండా నిలబడియున్నవి. యేసుక్రీస్తు అనే బండను పునాదివేసి కట్టిన ఇళ్లు ఇహలోకపు తుఫానులో చెక్కుచెదరకుండ నిలబడగలవు.

ఎత్తుపల్లాలు జీవితములో అతి సహజములు. ఎత్తునుండి ప్రవహించే జలాలు. స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటాయి. అయితే ప్రవహించని మడుగులు మురికి కూపాలు. అనురకములైన క్రమములు పుట్టిల్లు కనిపిస్తున్న కష్టాలు అడ్డంవచ్చిందని, జీవిత స్రవంతి ప్రవహించడం ఆగిపోతే మన జీవితాలు మురికి కూపాలుగా మారిపోతాయి. ఆకాశము వర్షించకుండా ఆపగలిగినవారెవ్వరూ లేరు. మనలను సృష్టించిన తండ్రి పరలోకములో ఉన్నాడనే విశ్వాసమే మనకుంటే, ఆ ప్రబల అంధకారపు మబ్బులు కమ్మినప్పటికినీ, మనలను త్రోవ తప్పిపోకుండా నడిపించగలడు.

"అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును. తట్టుడి మీకు తీయబడును" అని పలికిన క్రీస్తుప్రభువు ఏ రోజుకు కావలసిన బలమును, శక్తిని, ఆరోజే ప్రసాదించగలడు. ఈనాడే ఆ క్రీస్తుప్రభువుగూర్చి తెలుసుకొని మీ బలహీనమైన చేతులను, ఆయన బలమైన చేతుల్లో ఉంచి ఈ బ్రతుకుబాటలో నిర్భయంగా నిశ్చింతగా నడిచిపొండి

అయితే మాకు వెంటనే వ్రాయండి

— చదలవాడ చంద్రమతీ దేవి

మీ కోసం మరుసటివారం మరొక ముత్యాలసరం

ఉచితం ఉచితం ఉచితం

మీ ఇంటో కూర్చుని బైబుల్ పరిశోధనమును చక్కటి సర్టిఫికేటు పొందాలన్నా, బైబుల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుమీద మీ అడ్రస్‌తో స్పష్టంగా వ్రాయండి పోస్టు ఖర్చులుకూడా మావే

ఇదే అడ్రస్:
ఎస్.జాన్ డేవిడ్
నిరీక్షణ
పోస్టు బాక్సు : 12
చిలకలూరిపేట. గుంటూరు జిల్లా

ప్రతిరోజూ 7-15 గంటలకు 19 మీటర్ల మీద సువార్త వాణి రేడియో కార్యక్రమాలు వినండి

66 th Gospel Message Inserted by S. John David Chillakaluripet Guntur Dt.